ఏతద్యేవాక్షరం బ్రహ్మ ఏతద్ద్యే వాక్షరం పరం ।
ఏతద్ద్యే వాక్షరం జ్ఞాత్వా యో యదిచ్ఛతి తస్యతత్ ॥

*– కఠ ఉపనిషత్తు 1-16*

'అక్షరమే బ్రహ్మ. అక్షరమే పరము.
అక్షరము గ్రహించిన వానికి ఏది కోరిన అది కలుగుచున్నది.

# గుడ్ స్టూడెంట్

**డా॥ బి.వి.పట్టాభిరామ్** Ph.D

ఎమెస్కో

కొన్ని సందేహాలు...


అధ్యాయం-1

చదువులో విజయానికి... 7

అధ్యాయం-2

కొన్ని సందేహాలు... 113

అధ్యాయం-3

విద్యార్థి సంపూర్ణ విజయానికి... 131

# అధ్యాయం-1

## చదువులో విజయానికి...


| | | |
|---|---|---|
| 1. | ఉత్తిష్ఠ | 9 |
| 2. | చదువుకోడానికి చక్కని సమయం | 17 |
| 3. | చక్కని ప్రణాళికతో ముందుకెళ్ళండి | 25 |
| 4. | అద్భుతాలు చేయాలంటే ఆత్మబలమే ఇంధనం | 41 |
| 6. | చదువుకున్నదాన్ని నోట్స్‌గా రాయాలి | 55 |
| 7. | మీ పరిజ్ఞానానికి మీరే పరీక్ష పెట్టుకోండి | 63 |
| 8. | చదివింది ఎలా గుర్తుంచుకోవాలి? | 69 |
| 5. | మతిమరుపుకు మందుంది | 75 |
| 9. | పరీక్షల్లో విజయం మీదే | 91 |
| 10. | పరీక్షలలో విజయానికో 'మంత్రం' | 105 |

# ఉత్తిష్ఠ

> ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్యవరాన్ని బోధత
> క్షురస్యధారానిశితా దురత్యయా దుర్గపథస్తత్కవయోవదన్తి
>
> 'లే, మేలుకో, సద్గురుని ఆశ్రయించు. విద్వాంసులు, దీన్ని కత్తిమీద సాము,దుర్గమమైన మార్గం అంటున్నారు. విద్యామార్గం అటువంటిది. దాన్ని అర్థించి ప్రయత్నించే వారే విద్యార్థులు.'

విద్యార్థుల్లో మూడు రకాల వారుంటారు. మొదటివారు విజయాలు సాధిస్తూ ఉంటారు. రెండవవారు విజయం సాధించిన వారిని గమనిస్తూంటారు, వారిని చూసి ఏమీ నేర్చుకోరు. మూడవ వారు ఒకటిరెండుసార్లు తప్పడం లేదా తక్కువ మార్కులు రావడంతో 'మాకు చదువు రాదు' అని నమ్మి డ్రాపవుట్స్ అవుతూంటారు.

వాస్తవానికి ముగ్గురూ ఒక విధంగా చదవగలిగే సత్తా ఉన్నవారే. ఆ ముగ్గురికీ టీచర్ చెప్పే పాఠం ఒకే విధంగా ఉంటుంది. ఇంటి దగ్గర పరిస్థితులు ఒకేవిధంగా లేకపోయినా, పాఠశాలకు వచ్చాక కండిషన్ చేసుకోవాలి. అంటే చదువుపై బలమైన కోరిక, నమ్మకాన్ని పెంచుకోవాలి. చదువు అంటే ఇష్టపడాలి.

ఉదాహరణకు ఒక అబ్బాయి, పక్కింటి అబ్బాయితో ఆడుకోవాలని అనుకుని తల్లికి చెబుతాడు. అతనితో ఆడుకోవడం ఇష్టం. తల్లి 'వద్దు' అంటుంది. పైగా 'వాడు మంచి వాడు కాదు' అంటుంది. అబ్బాయి మాత్రం ఎలాగైనా ఆడుకోవాలని అల్లరి చేస్తాడు. తల్లి తీవ్రంగా మందలిస్తుంది. దాంతో ఆ అబ్బాయి తన గదిలోకి వెళ్లి అక్కడి కిటికీలో నుంచి పక్కింటి అబ్బాయికి సైగలతో తన సమస్య చెబుతాడు. మనం స్కూల్లోనే ఆడుకుందాం అని కూడా చెబుతాడు. కారణం అతనికి ఆ అబ్బాయితో ఆడుకోవాలన్న కోరిక బలంగా ఉండటమే.

# అధ్యాయం-2

## కొన్ని సందేహాలు...

ఈ అధ్యాయంలో నన్ను కలిసిన విద్యార్థులు వివిధ సందర్భాల్లో అడిగిన సమస్యలకు సమాధానాలు అందిస్తున్నాను.

# కొన్ని సందేహాలు

## నెంబర్ వన్‌గా ఉండాలంటే...

"నేను బి.ఎస్సీ సెకండ్ ఇయర్ చదువుతున్నాను. స్కూల్‌లో, కాలేజ్‌లో ఉన్నప్పుడు బాగా చదివి ఫస్ట్ క్లాస్ రావాలనే అనుకునేదాన్ని. కాని నాకు ఎప్పుడూ 65 శాతం మార్కులకంటే ఎక్కువగా రాలేదు. నేను ఇప్పుడు కాలేజ్‌ఫస్ట్ రావాలని ఎంత చదివినా గుర్తుండటం లేదు. నా సమస్యకు పరిష్కారం చెప్పగలరు. చదివింది గుర్తుకు ఉండాలంటే ఏంచేయాలి? నెంబర్ వన్‌గా ఉండాలంటే ఏం చేయాలి? ఏ సమయంలో ఏ సబ్జెక్టు బాగా చదవగలుగుతాం. చెప్పండి" అని అడిగారు.

"ఫలానా సమయంలో ఫలాన సబ్జెక్టు చదవాలనే రూలు ఏదీ లేదు. ఆ సమయంలో చదివితే అది గుర్తుండిపోతుందనే దాఖలా కూడా లేదు. బాగా కష్టం అనిపించేది ముందుగా చదవాలి. అదీ తెల్లవారుఝామున చదివితే మంచిది. ఎందుకంటే ఆ సమయంలో మనసు ప్రశాంతంగా ఉంటుంది, ఫ్రెష్‌గా ఉంటుంది. చదివింది త్వరగా ఎక్కుతుంది. మీ మార్కులను పెంచుకోవాలంటే శ్రమించక తప్పదు. జీవితంలో నంబర్‌వన్ కావాలని ఉంటే ఒక వాస్తవాన్ని గుర్తించాలి. అదేమంటే చాలా బాగా చెయ్యాలనుకున్నది మొదటి ప్రయత్నంలోనే ఎవరూ చేయలేరు. ఒకటి రెండుసార్లు ఫెయిల్ కూడా కావొచ్చు, దానికి నిరాశ చెందకూడదు. మళ్ళీ ప్రయత్నం చేయాలి అప్పుడు విజయం సాధించవచ్చు. నంబర్‌వన్ కావాలనే బలమైన కోరికతోపాటు, స్థిరమైన పనులు చేయాలి. అనుకున్న ఆలోచనలను ఆచరణలో పెట్టాలి. ఆకర్షణలను అదుపులో ఉంచాలి. అప్పుడే మీరు మీ రంగంలోనైనా నంబర్‌వన్ కావొచ్చు" అని చెప్పాను.

# అధ్యాయం-3

## విద్యార్థి సంపూర్ణ విజయానికి...


| | | |
|---|---|---|
| 1. | గుడ్ స్టూడెంట్ | 133 |
| 2. | ఎలా, ఎవరు, ఎప్పుడు, ఎందుకు చదవాలి? | 143 |
| 3. | ఒత్తిడి తగ్గించుకునే విద్య నేర్చుకోండి | 149 |
| 4. | మైండ్‌సెట్ మార్చుకోవాలి | 159 |
| 5. | మీరు మెగా స్టూడెంట్ కాగలరు | 171 |

# గుడ్ స్టూడెంట్

దూరమేతే విపరీతే విషూచీ అవిద్యాయాచ విద్యేతి జ్ఞాతా ।
విద్యా ఉ భీప్సినం నచికేత సం మన్యే నత్వా కామాబహవో ఉ లోలుపన్త

– కఠోపనిషత్తు

'విద్యకూ అవిద్యకూ ఎంతో దూరం, వైరుధ్యం, భేదం. నచికేతా! నీవు తెలుసుకున్నావు. కోరికలను తీర్చే అనేక మార్గాలను నిరాకరించావు. విద్యనే కోరుకున్నావు. నచికేతుడు గుడ్ స్టూడెంట్!

గుడ్ స్టూడెంట్ అంటే మంచి మార్కు లొచ్చినవారేనని కాదు. అన్నింటా మంచి గుర్తించాలి. మంచి పద్ధతులు ననుసరించాలి. మంచి నడవడిక నలవర్చుకోవాలి. మంచి సంబంధ బాంధవ్యాలను పెంచుకోవాలి. డిగ్రీలున్నంత మాత్రాన ఉద్యోగాలు రావు. ఆ రోజులుపోయాయి. గతంలో ప్రభుత్వ ఉద్యోగాలు అలా వచ్చేవి. తెలిసినవాళ్ళ, నాయకుల రికమెండేషన్లు ఉండేవి. ఇప్పుడు అవేం కుదరవు. చదువుతోపాటు శీలం, క్రమశిక్షణ కావాలి అవిలేనివాడు ఒకరోజు బయటకు రావాల్సిందే.

ఇటీవలికాలంలో కొన్ని పెద్ద పెద్ద అంతర్జాతీయ సంస్థలు, కాలేజీల్లో నిర్వహించే క్యాంపస్ సెలక్షన్లలో అత్యధిక మార్కులు వచ్చినవారిని తీసుకున్న తరువాత, క్రమశిక్షణ, నిజాయితీ లోపించినట్లు గుర్తించి 20 శాతం మందిని ఆరునెల్లలోగా ఇంటికి పంపుతున్నారు.

ఇన్ఫోసిస్, సత్యం, విప్రో, మైక్రోసాఫ్ట్‌లాంటి సంస్థలు, ఈ విషయంలో ముఖ్యంగా విలువలు విషయంలో స్పష్టమైన వైఖరిని అనుసరిస్తున్నారు. ఆ ఉద్యోగికి 95 శాతం మార్కులు వచ్చినా, ఒక ప్రముఖుడి కొడుకు/కూతురైనా,